# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 350 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 9-12-2025 పేజీలు : 12 వెల రూ.3/

- గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 2025-26 తొలి అర్ధ సంవత్సరంలో 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి నమోదు పారిశ్రామిక రంగంలో 12.05 శాతం,
- సేవల రంగంలో 11 శాతం వృద్ధి గత ఐదేళ్లలో రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయిందన్న సీఎం
- తలసరి ఆదాయం జాతీయ సగటును దాటి రూ.2.66 లక్షలకు చేరింది
- ఈ ఆర్థిక సంవత్సరానికి 17.11 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని వెల్లడి

### జాతీయ సగటును మించిన

# ఏపీ జీఎస్‌డీపీ...

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 10.91 శాతంగా నమోదైంది. ఇదే కాలానికి జాతీయ సగటు 8.8 శాతంతో పోలిస్తే ఇది గణనీయంగా అధికం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంగాల వారీగా ఆర్థిక ప్రగతి వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక రంగం తిరిగి గాడిలో పడిందని, అన్ని రంగాల్లోనూ సానుకూల వృద్ధి కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**రంగాల వారీగా ప్రగతి ఇలా...!**

2025-26 రెండో త్రైమాసికం నాటికి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు సీఎం వివరించారు. ఈ త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (జీవీఏ) రూ.1,25,571 కోట్లుగా ఉండగా, పారిశ్రామిక రంగం జీవీఏ రూ.86,456 కోట్లు, సేవల రంగం జీవీఏ రూ.1,60,075 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగం 2.78 శాతం నుంచి ఏకంగా 12.20 శాతానికి ఎగబాకి జాతీయ సగటును అధిగమించడం విశేషం.వ్యవసాయ రంగంలో 11.43 శాతం వృద్ధిరేటు సాధించగా, అందులో మత్స్య,

మిగతా 2

### ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన

# జూనియర్ ఎన్టీఆర్

- సోషల్ మీడియాలో ప్రచారం
- తన పేరుప్రతిష్ఠలకు భంగం కలుగుతోందన్న ఎన్టీఆర్
- విచారణ చేపట్టిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా ధర్మాసనం

2 లో



### ఆమ్రపాలికి హైకోర్టులో

# చుక్కెదురు

క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే



వివరాలు 2

### జిన్నా వ్యతిరేకిస్తే

# నెహ్రూ సమర్థించారు..

**వందేమాతరంపై చర్చలో మోదీ**

2





### రేవంత్ రెడ్డి

## బిల్డప్ బాబాయ్

అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన

రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ

రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

2

# తెలంగాణ రైజింగ్

# అన్‌స్టాపబుల్

**హైదరాబాద్,డిసెంబర్8**

తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా

మిగతా 2

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



### ఇండిగో సంక్షోభానికి ముందు

## ఏం జరిగిందంటే...



రాజ్యసభకు వివరించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఇండిగోపై విచారణ జరుగుతోందన్న రామ్మోహన్ నాయుడు

విమర్శలు, ఆరోపణలకు రాజ్యసభలో సమాధానం

సంక్షోభానికి ముందు జరిగిన సంఘటనల క్రమాన్ని వివరించిన కేంద్ర మంత్రి

వివరాలు 2



గోదావరిలో తప్పిన పెను ప్రమాదం..

### 100 మంది ప్రయాణికులు సురక్షితం

- వశిష్ఠ గోదావరిలో నిలిచిపోయిన పంటు
- 100 మందికి పైగా ప్రయాణికులతో నది మధ్యలో అవస్థలు

వివరాలు 2

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన జూనియర్ ఎన్టీఆర్

తన పేరుప్రతిష్ఠలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందంటూ టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని సోషల్ మీడియా ఖాతాలు, ఈ-కామర్స్ సైట్లు తన పేరు, ఫొటోలను వాడుతూ అభ్యంతరకరమైన, తప్పుడు సమాచారంతో కూడిన పోస్టులను వ్యాప్తి చేస్తున్నాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సోమవారం జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా ధర్మాసనం విచారణ చేపట్టింది.ఎన్టీఆర్ తరఫున న్యాయవాది జె. సాయిదీపక్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ వ్యక్తిగత హక్కులకు, ప్రతిష్ఠకు హాని కలిగించేలా ఉన్న పోస్టులను తక్షణమే తొలగించాలని, వాటిని ప్రచారం చేసిన వారిపై 2021 ఐటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను, స్క్రీన్‌షాట్‌లను కోర్టుకు సమర్పించారు. ముందుగా ఆయా సోషల్ మీడియా సంస్థలను సంప్రదించి పోస్టుల తొలగింపునకు ప్రయత్నించాలని, అప్పటికీ ఫలితం లేకపోతేనే కోర్టును ఆశ్రయించాలని న్యాయమూర్తి సూచించారు.ఇక, వాదనలు విన్న న్యాయస్థానం... ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకరమైన కంటెంట్‌ను మూడు రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 22వ తేదీకి వాయిదా వేసింది. గతంలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ విషయంలోనూ దిల్లీ హైకోర్టు ఇలాంటి ఆదేశాలే ఇచ్చిందని ఎన్టీఆర్ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సోషల్ మీడియాలో పరువు నష్టంపై ఇటీవల నాగార్జున, అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ వంటి ప్రముఖులు కూడా న్యాయపోరాటం చేసిన విషయం తెలిసిందే.

# ఇండిగో సంక్షోభానికి ముందు ఏం జరిగిందంటే...

**న్యూఢిల్లీ:**

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఇది పూర్తిగా ఆ సంస్థ అంతర్గత వైఫల్యమేనని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో స్పష్టం చేశారు. నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఒక ఉదాహరణగా నిలిచేలా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు సోమవారం రాజ్యసభలో మంత్రి సమాధానమిచ్చారు. ఇండిగో విమానాల రద్దుకు, సర్వీసుల అంతరాయానికి ఏఎంఎస్ఎస్ (%ూమీూ%) సిస్టమ్‌లో సాంకేతిక లోపాలు కారణం కాదని, అది కేవలం ఇండిగో సంస్థ అంతర్గత ప్రణాళికా లోపం, సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థలోని సమస్యల వల్లే జరిగిందని ఆయన తేల్చిచెప్పారు. "ప్రస్తుతం మనం చూస్తున్న ఇండిగో సంక్షోభానికి వారి సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థ, అంతర్గత ప్రణాళికా వైఫల్యమే కారణం" అని మంత్రి అన్నారు.

**సంఘటనల క్రమాన్ని వివరించిన కేంద్ర మంత్రి**

ఈ సందర్భంగా మంత్రి పూర్తి వివరాలను సభ ముందుంచారు. ఇండిగో సంక్షోభానికి ముందు ఏం జరిగిందో వివరించారు.హైకోర్టు ఆదేశాల మేరకు పైలట్లు, సిబ్బంది విధి నిర్వహణ సమయాలకు సంబంధించిన కొత్త నిబంధనలను (%ఖీణూ%) ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఈ నిబంధనల అమలుకు ముందు అన్ని విమానయాన సంస్థలతో, భాగస్వాములతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు వివరించారు. మొత్తం 22 మార్గదర్శకాలలో 15 నిబంధనలను జూలై 1న, మిగిలిన 7 నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలులోకి తెచ్చామని చెప్పారు.కొన్ని విమానయాన సంస్థలు తమ ప్రత్యేక అవసరాల రీత్యా (రాత్రిపూట కార్యకలాపాలు, ఈశాన్య రాష్ట్రాల రూట్లు, ఏటీఆర్ విమాన సర్వీసులు) కొన్ని మినహాయింపులు కోరాయని, వాటిపై డీజీసీఏ పలు దఫాలుగా చర్చలు జరిపిందని తెలిపారు. కఠినమైన భద్రతా ప్రమాణాలను అంచనా వేసిన తర్వాతే అనుమతించదగిన మార్పులకు ఆమోదం తెలిపామని అన్నారు. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాక నెల రోజుల పాటు కార్యకలాపాలు సజావుగా సాగాయని గుర్తుచేశారు."డిసెంబర్ 1న కూడా ఇండిగో సంస్థ ప్రతినిధులతో సమావేశం జరిగింది. వారు కొన్ని వివరణలు కోరగా, మంత్రిత్వ శాఖ వాటిని అందించింది. ఆ సమావేశంలో కూడా ఇండిగో తమకు ఎలాంటి సవాళ్లు ఉన్నాయని చెప్పలేదు, ఏ సమస్యనూ మా దృష్టికి తీసుకురాలేదు. కానీ డిసెంబర్ 3న అకస్మాత్తుగా విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలిసిన వెంటనే పౌర విమానయాన శాఖ జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దింది" అని మంత్రి వివరించారు.

**భద్రత విషయంలో రాజీ లేదు**

"ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. పైలట్లు, సిబ్బంది, వ్యవస్థ, ప్రయాణికులు.. అందరి సంక్షేమం ప్రభుత్వానికి ముఖ్యమే. అన్ని విమానయాన సంస్థలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని మంత్రిత్వ శాఖ చాలా స్పష్టంగా ఉంది" అని రామ్మోహన్ నాయుడు నొక్కి చెప్పారు. ఇది ఇండిగో సంస్థ రోజువారీ కార్యకలాపాలకు సంబంధించిన అంశమని, తమ సిబ్బందిని, రోస్టర్‌ను నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు. నిబంధనలు సక్రమంగా అమలయ్యేలా చూడటమే తమ పాత్ర అని, ఆ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని స్పష్టం చేశారు. ఘటనపై ఇప్పటికే విచారణ జరుగుతోందని, ప్రభుత్వ స్పందన చాలా దృఢంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. "మేం కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడకుండా ఇదొక ఉదాహరణగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు..

**న్యూఢిల్లీ:** వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు.కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని, గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు.వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు.బ్రిటిష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేధో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

మొదటిపేజీ తరువాయి

పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్దాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

**హైదరాబాద్,డిసెంబర్8**

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు.,÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# గోదావరిలో తప్పిన పెను ప్రమాదం.. 100 మంది ప్రయాణికుల సురక్షితం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. సఖినేటిపల్లి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య వశిష్ఠ గోదావరిలో 100 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న పంటు నది మధ్యలో ఆగిపోయింది. ప్రవాహ వేగానికి సాగర సంగమం వైపు కొట్టుకుపోతుండగా, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.వివరాల్లోకి వెళితే.. నరసాపురం నుంచి సఖినేటిపల్లికి ప్రయాణికులతో బయలుదేరిన పంటు, నది మధ్యలోకి రాగానే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఒక్కసారిగా ఆగిపోయింది. సిబ్బంది మరమ్మతులు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.

అదే సమయంలో నదిలో ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పంటు అదుపుతప్పి అంతర్వేది సాగర సంగమం వైపు కొట్టుకుపోవడం ప్రారంభించింది. దీంతో అందులోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నిర్వాహకులు వెంటనే అప్రమత్తమయ్యారు. మరో పంటును పంపి, దాని సహాయంతో నిలిచిపోయిన పంటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దీంతో ప్రయాణికులు, వారి బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ రెండు జిల్లాల మధ్య రోజూ వేలాది మంది ఈ పంటుల మీదే రాకపోకలు సాగిస్తుంటారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్,డిసెంబర్8**

ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...

మొదటిపేజీ తరువాయి

ఆక్వాకల్చర్ రంగాల్లో రికార్డు స్థాయిలో 26.27 శాతం వృద్ధి కనిపించింది. వరి దిగుబడి గతంతో పోలిస్తే 23.95 శాతం పెరిగి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అరటి దిగుబడిలో అనూహ్యంగా 151.2 శాతం వృద్ధితో 37.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. మత్స్య, రొయ్యల దిగుబడి కూడా వరుసగా 17.30, 27.09 శాతం పెరిగింది.పారిశ్రామిక రంగంలో మైనింగ్ 18.43 శాతం, తయారీ రంగం 11.66 శాతం, నిర్మాణ రంగం 11.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ ఉత్పత్తి 19.12 శాతం పెరిగి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సేవల రంగంలో రియల్ ఎస్టేట్ 14.31 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, ఆతిథ్య రంగం 8.50 శాతం, రవాణా రంగం 5.99 శాతం వృద్ధిని సాధించాయి. ఈ త్రైమాసికంలోనే జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగగా, 14.98 లక్షల మంది విమాన ప్రయాణాలు చేశారు.

**గత ఐదేళ్ల పాలనతో పోలిక**

ఈ సందర్భంగా 2014-19 మధ్య టీడీపీ పాలన, 2019-24 మధ్య గత ప్రభుత్వ పాలనలో నమోదైన వృద్ధిరేటును చంద్రబాబు పోల్చిచూపారు. 2014-19 మధ్య జీఎస్‌డీపీ వృద్ధి 13.49 శాతంగా ఉంటే, 2019-24 మధ్య అది 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రం సుమారు రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీని నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వృద్ధి కొనసాగి ఉంటే రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేదని విశ్లేషించారు.

తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించిందని, 2018-19లో రూ.1,54,031గా ఉన్న తలసరి ఆదాయం 2023-24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగిందని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే దానిని రూ.2,66,240కి పెంచగలిగామని తెలిపారు. ఇది ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324 కంటే ఎక్కువని గుర్తుచేశారు.

**భవిష్యత్ లక్ష్యాలు.. స్వర్ణాంధ్ర-2047**

ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలోనే రూ.7,58,270 కోట్ల జీఎస్‌డీపీ సాధించామని, వార్షిక లక్ష్యంలో ఇది 41 శాతమని చంద్రబాబు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.18,65,704 కోట్ల జీఎస్‌డీపీతో 17.11 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

## కల్లూరులో 'డీజీ-లక్ష్మీ' కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
కర్నూలు నగరంలోని కల్లూరు అర్బన్ 37వ వార్డు, సింగిల్ ట్యాంకు ప్రాంతంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డీజీ-లక్ష్మీ కామన్ సర్వీస్ సెంటర్'ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించి, అందుబాటులోకి తెచ్చారు. మహిళా సాధికారత, స్వయం ఉపాధి లక్ష్యంగా మెప్మా ఆధ్వర్యంలో ఈ సేవలను విస్తరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, పాణ్యం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ జనార్ధన్ ఆచారి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నాయకులు నాగేశ్వరరావు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మెప్మా సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కల్లూరు పీహెచ్‌సీలో ఎమ్మెల్యే గౌరు చరిత ఆకస్మిక తనిఖీ

**- వైద్యులు సమయపాలన పాటించాలి.. రోగులకు మెరుగైన సేవలందించాలి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
పాణ్యం నియోజకవర్గం, కల్లూరు అర్బన్ 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని రిజిస్టర్లను, సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కే. పార్వతమ్మ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ జనార్ధన్ ఆచారి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నాయకులు నాగేశ్వరరావు, ఖాదర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 8:** క్రీడా పోటీల లో ఎంపికైన 16 మంది ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు ఖాదర్ ఎనిమిది వేల రూపాయల విలువచేసే క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో 16 మంది ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలలో అత్యుత్తమంగా రాణించి మండలానికి మంచి పేరు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 13 నుండి డిఎం సాయి లో జరిగే క్రికెట్ పోటీలలో మండల ఉపాధ్యక్షులు టీం కూడా పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారులు మోహన్ రెడ్డి యశోద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన క్రికెట్ టీం సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది, ట్రాఫిక్ అంతరాయం ఉండే చోట విగ్రహాలను ఏర్పాటు చేయడాన్ని నిలిపివేయాలని కోరుతూ సిపిఎం వినతి



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**
నంద్యాల పట్టణంలోని జిల్లా జనరల్ ఆసుపత్రి ఎదుట ఎన్జీవోస్ కాలనీ రోడ్డు కు వెళ్లే నేషనల్ ప్రధాన రహదారిలో ఏలాంటి అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని సిపిఎం పట్టణ కమిటీగా జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనంగా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ప్రధానమైన రహదారి మధ్యలో రోడ్డును పగలగొట్టి నిర్మాణాన్ని చేపట్టడం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సిపిఎం పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అయితే విగ్రహాలను పెట్టడాన్ని వ్యతిరేకించడం లేదని, అక్కడ పెట్టడం వలన నిత్యం వేలాదిమంది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తున్నారని అదే విధంగా ఎన్జీవోస్ కాలనీ కి వేలాది మంది విద్యార్థులు రోజువారీగా రాకపోకలు జరుగుతున్నాయని ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయడం వలన స్కూల్ బస్సులకు ఆటోలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ కూడా భారీగా నిలిచిపోయే అవకాశం ఉందని ఇక్కడే చాలాసార్లు రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోయిన ఘటనలు చాలా ఉన్నాయని ఇటువంటి చోట మళ్లీ విగ్రహాలను ఏర్పాటు చేయడం సరైనది కాదని అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయకముందుకే నేషనల్ హైవే అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నిర్మాణాన్ని ఆపివేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే అక్కడ మళ్ళీ విగ్రహం తొలగిస్తామని అధికారులు చెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఎందుకంటే అక్కడ విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాతపడగొట్టడం అంటే విగ్రహం ఏర్పాటు చేసే నాయకునికి అగౌరవపరిచినట్లు అవుతుందని, విగ్రహం ఏర్పాటు చేయకముందే అధికారులు సమస్యను పరిష్కారం చేయాలని ప్రజల విద్యార్థుల ప్రాణాలను కాపాడుకునేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గారికి ఆర్డిఓ గారికి నేషనల్ హైవే అధికారులకు సమస్య తీవ్రతను వివరించడం జరిగింది. వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేకుంటే రాబోయే కాలంలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు అధికారం ఉందని విగ్రహాలను రోడ్లపైనే ఏర్పాటు చేసే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రజలుకు ఇబ్బందులు కలిగే చోట ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చూడాలనే తీర్పును గౌరవించి జిల్లా కలెక్టర్ గారు, మున్సిపల్ కమిషనర్ ,ఆర్డిఓ నేషనల్ హైవే అధికారులు అంతా కలిసి ఇలాంటి మరొక ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ చొరవ తీసుకొని నిర్మాణం చేపట్టాడన్ని ఆపాలని ప్రజలు ఏమైపోతే నాకేమీ నేను పట్టించుకోను ఎవరు ఎక్కడ విగ్రహాలు పెట్టినా నేను నోరు మెదపను అని చూస్తూ ఉండడం అంటే ప్రజా శ్రేయస్సును విస్మరించడమేనని అన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం.. చట్టపరంగా న్యాయం చేస్తాం

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 119 వినతులు**
**- త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
పోలీస్ కార్యాలయానికి వచ్చే బాధితులకు అండగా ఉంటూ, వారి సమస్యలపై తక్షణమే విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వారం నిర్వహించిన కార్యక్రమానికి మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికా రులను ఎస్పీ ఆదేశించారు.

**ప్రధాన ఫిర్యాదులు ఇవే..**
సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో ఉద్యోగాల పేరుతో మోసాలు, వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, భూ ఆక్రమణలు ప్రధానంగా ఉన్నాయి. ఉద్యోగాల పేరుతో టోకరా: సర్వశిక్ష అభియాన్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తానని గూడూరుకు చెందిన సుధాకర్ తన వద్ద రూ. లక్ష తీసుకుని ఫేక్ ఆర్డర్ ఇచ్చి మోసం చేశాడని శ్రీరామనగర్‌కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. అలాగే ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 5 లక్షలు తీసుకుని మోసం చేశాడని బాలాజీ నగర్‌కు చెందిన భారతి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో రూ. 11.10 లక్షలు తీసుకుని ఫేక్ లెటర్ ఇచ్చారని హైదరాబాద్‌కు చెందిన దీప ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కన్నతల్లికి కన్నీళ్లు: ఇద్దరు కుమారులు ఉన్నా, అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తనకు న్యాయం చేయాలని గూడూరుకు చెందిన వృద్ధురాలు అంజనమ్మ కన్నీటి పర్యంతమ య్యా రు. భూ ఆక్రమణ: వెంకాయపల్లెలో తనకు న్న 1.40 ఎకరాల భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మిలటరీ కాలనీకి చెందిన చంద్రమ్మ కోరారు. వాట్సాప్ గ్రూపులో కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు ఆయా శాఖల అధికారులు తక్షణం స్పందించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**
**పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ (Public Grievance Redressal System) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ..పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతోందన్నారు. ప్రీ-ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీల పరిష్కారం లో నాణ్యతను పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంప్రాపర్ రెడ్రెసెల్ ఉండకూడదని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి, స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అర్జీలు అత్యధికంగా వస్తున్నందున, ఈ శాఖలు వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అర్జీలకు సంబంధించి ఎండార్స్‌మెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని, స్పష్టంగా, త్వరితగతిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి నివేదికను పంపించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి, తనిఖీల ఫోటోలను అధికారుల గ్రూప్ లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశిం చారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 450 మంది పాఠశాలకు గైర్ హాజరు అయినట్లు గుర్తించామని, వారిని తిరిగి పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఇఓ, ఆర్డీవో లను ఆదేశించారు. ఆ విద్యార్థుల కుటుంబాలు వలసలకు వెళ్లినట్లయితే,తలిదండ్రులతో మాట్లాడి, వారిని తిరిగి రప్పించి, సీజనల్ హాస్టళ్లలో విద్యార్థులను చేర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. డ్రాపౌట్ అయి నా ప్రతి విద్యార్థి కూడా పాఠశాలకు తిరిగి చేరే వరకు అధికారులు ఫాలోఅప్ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కీలకమైన దశ అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి పదవ తరగతి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదికి చేరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో కాపు, బీసీ భవనాల నిర్మాణాల పూర్తి కి కృషి చేస్తున్నా కర్నూలులో ట్రాఫిక్ సమస్యల కు చర్యలు తీసుకుంటున్నాం

**పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సొంత నిధులతో కాపు , బీసీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ బి – కాంప్ లో ముందుగా కాపు భవనం మరియు బీసీ భవనాల పునః నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...2014 సంవత్సరం కాలం లో ఉన్న అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం కాపు , బీసీ భవనాలు నిర్మాణానికి చర్యలు చేపట్టినదని నిధులు కేటాయించి నిర్మాణాలు బేస్ లెవెల్ స్థాయికి తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పనులను అర్ధాంతరంగా ఆపివేయడం , నిధులు కేటాయించకపోవడం తో కాపు , బీసీ ల మనోభావాలు దెబ్బతిన్నవని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్లపొదలు , గుంతలతో ఉన్నదని అప్పుడే వారికి ఈ రెండు భవనాలు పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేయడం జరిగిందని , ఆ వాగ్దానం మేరకు ఇప్పుడు కాపు భవన నిర్మాణ నిమిత్తం ఒక కోటి 50 లక్షల రూపాయలు మరియు బి.సి. భవనానికి 2 కోట్ల రూపాయలు టీజీవి సంస్థల ద్వారా నిధులు కేటాయించి ఎనిమిది నెలల్లో కాంట్రాక్టర్ ప్రభాకర్ ద్వారా నాణ్యతతో కూడిన పనులతో పార్కింగ్ ప్రదేశం తో సహా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కెప్టెన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు . మంత్రులుగా మేము కేంద్ర ప్రభుత్వ మంత్రులతో సమావేశాలు నిర్వహించుకుని రాష్ట్రానికి చేయవలసిన అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ కు ఇప్పటివరకు పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొని రావడం జరిగిందని , 7వేల కోట్ల రూపాయలతో అగస్త్య కంపెనీ వస్తూ ఉన్నదని , ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రిలయన్స్ కంపెనీ ద్వారా తీసుకుని రావడం జరిగిందని , ఇంకా చాలా కంపెనీలు తీసుకుని వస్తామని మంత్రి తెలిపారు. కాపు భవనం పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రారంభోత్సవం చేయిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండడం వలన హైదరాబాద్ అన్ని విధాల గణనీయమైన అభివృద్ధి చెంది ఇప్పుడు దేశానికే తలమానికంగా ఉన్నదని తెలియజేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి స్థిరమైన ఎక్కువ కాలం ఉండే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని , ఆ విధంగా స్థిరమైన ప్రభుత్వాలు ఉండడం వల్లనే సింగపూర్ , జపాన్ ,దుబాయి దేశాలు , గుజరాత్ వంటి రాష్ట్రాం అభివృద్ధి చెందాయని తెలుపారు. కర్నూలు పట్టణంలో రోడ్లను అభివృద్ధి చేస్తూ అవసరమైన ప్రదేశాల్లో రోడ్డు వెడల్పు చేస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సేవలు గుర్తుంచుకుని, ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఎల్లప్పుడు అండగా ఉండి ఆశీస్సులు అందించాలని కోరారు. కాపు భవన పూజా కార్యక్రమం కార్యక్రమంలో కాపు /బలిజ నాయకులు నారాయణరెడ్డి , డాక్టర్ కుళ్లాయప్ప , పత్తి ఓబులయ్య , లక్ష్మన్న , రవి , రామకృష్ణ , సోమశేఖర్ , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింతామోహన్ , ఆర్కిటెక్ట్ రఘునాథ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు. బీసీ భవన పూజా కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్ , నక్కమిట్టల శ్రీనివాసులు , రాంబాబు , రామకృష్ణ , బీసన్న మొదలగువారు మరియు ఈ రెండు పూజా కార్యక్రమాలకు బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన , బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతికి సహకారం అభినందనీయం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**రూ.10.64 లక్షలు ఆస్తి పన్నులు వసూలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ. 10,64,111/- విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతీ పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓ జునైద్, ఆర్‌ఐలు రాజు, భార్గవ్, సుహైద్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి దొరికిన ఆణిముత్యం భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి

**నంద్యాలలో ఈ నెల 13 న వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ కూటమి నేతలు**

**తెలుగుదేశం,బిజెపి,జన సేన సమన్వయంతో విగ్రహ ప్రతిష్ఠ**

**భారతదేశ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

భారతదేశ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు,భారతదేశానికి దొరికిన ఆణిముత్యం భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కొనియాడారు.నంద్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అభిరుచి మధు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అటల్ బిహారి వాజ్పేయి సందేశ యాత్రను ఆయనను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాలు ప్రతిష్టిస్తున్నామన్నారు. నంద్యాలలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఈ నెల 13 శనివారం ఉదయం 9.30 కు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కూటమి నేతలు తెలుగుదేశం, బిజెపి,జన సేన నేతల సమన్వయంతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతం చేస్తామని అన్నారు. భారతదేశానికి దొరికిన ఆణిముత్యం భారత రత్న అటల్ బిహారీ వాజపేయి అని అభిరుచి మధు కొనియాడారు. భారత దేశం అభివృద్ధికి పాటుపడిన మహనీయుడన్నారు. ఆకలి,భయం,నిరక్షరాస్యత లేని భారతదేశంగా ఉండాలని కోరుకునేవారన్నారు. సాదారణ ఉపాధ్యాయ కుటుంబంలో 1925 జన్మించారన్నారు. అటల్ బిహారీ వాజపేయి కుటుంబం అంతా సంగ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు. చిన్నతనం నుంచే సాంగ్ కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచిపేరు తెచ్చుకోవడంతో స్వయం సేవక్ జాతీయ వాడిగా ఎదిగారన్నారు. సంగ్ కోసం పనిచేస్తున్న న్యాయవాది గా చదువుకునే రోజుల్లో ఆయనతో పాటు ఆయన తండ్రి సైతం న్యాయవాదిగా కళాశాలలో చేరడం అప్పట్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. క్విటిండియా ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ఇతర నాయకులతో పాటు జైలుకు వెళ్లారన్నారు. అనంతరం భారతీయ సంగ్ పగ్గాలు చేపట్టి 1954 లో బలరాం పుర నుంచి పోటీ చేసి ఎంపీగా అయ్యారన్నారు. జనసంఘ్ జాతీయ అధ్యక్షులుగా పనిచేస్తూ 1977 లో విదేశాంగ మంత్రిగా పనిచేశారన్నారు. రాజకీయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకొని బిజెపి పార్టీ ఉద్భవించడంతో ఆ పార్టీ లో 1996 లో ప్రధాని పీఠం అలంకరించి 13 సంవత్సరాలు ప్రధానిగా చేశారన్నారు. కార్గిల్ యుద్ధంలో ఆయన అనుసరించిన విధానాలు రాజకీయ చరిత్రలో మేలు రాయిగా నిలిచిందన్నారు. వరుసగా మూడు సార్లు ప్రధాని పీఠం అలంకరించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. జాతీయ రహదారులు,విదేశి పెట్టుబడులు, ఐటి రంగంపై దృష్టిపెట్టారన్నారు. పాక్,భారత్ సంబంధాలు మెరుగు పడటానికి లాహోర్ కు బస్సు ఏర్పాటుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రధానంగా ఆకలి,భయం,నిరక్షరాస్యత లేని దేశంగా భారతదేశం ఉండాలని కలలుగన్నారు. భారత రత్న బిరుదును 2014 లో అందుకున్నారన్నారు. భారతదేశ అభివృద్ధికి పాడుబడిన ఆయన అనారోగ్యంతో 93 ఏళ్ల వయసులో 2018 లో మృతి చెందారన్నారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలు భావితరాలు గుర్తు పెట్టుకొనేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహాలు ప్రతిష్టిసు_్తన్నామన్నారు. జిల్లాలోని అన్ని క్షేత్రాలలో ఉన్నవారు హాజరుకావాలని కోరారు. కూటమి నేతల సమన్వయంతో జరుగుతున్న కార్యక్రమం కాబట్టి భారీ సంఖ్యలో వచ్చేవారి కోసం అంగరం గా వైభవం గా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరో రెండు రోజుల్లో విగ్రహ ప్రతిష్ఠకు వచ్చే అధినాయకుల వివరాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు కల్పించే చర్యలు చేపడుతున్నాం

**జిల్లాలో ఏర్పాటు అవుతున్న కంపెనీల కు తగ్గట్టు యువత శిక్షణ పొంది ఉండాలి**

**పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువతకు ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్దానం మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే చర్యలు తీసుకుంటూ ఉన్నామని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ కెవిఆర్ కళాశాల జాబ్ మేళాలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు కెవిఆర్ కళాశాల లో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను మంత్రి టి.జి. భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు 5 సంవత్సరాలలో కల్పించే ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నామని తెలిపారు. కర్నూలు సెయింట్ జోసెఫ్ కళాశాలలో గతం లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో 950 మంది పైగా ఉద్యోగాలు సాధించారని ఇప్పుడు 1550 ఉద్యోగాలను 21 సంస్థల ద్వారా కల్పించే చర్యలు చేపడుతున్నామని ఈ 1550 ఉద్యోగాలను మీరు సాధించాలని యువతకు తెలిపారు. మీకు ఇపుడు వస్తున్న అవకాశాన్ని వెంటనే అందిపుచ్చుకొని ఉద్యోగంలో చేరి మీ నైపుణ్యాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు. ఓర్వకల్ హబ్ లో పదివేల కోట్ల పెట్టుబడులతో కంపెనీలు వస్తున్నవి వాటిలో ఉద్యోగాలు సంపాదించడానికి మీకు విద్యార్హత మరియు నైపుణ్యం ఉండాలి ఆదిశగా మీరు అడుగులు వేసి ఉద్యోగాలు సాధించాలని మంత్రి తెలిపారు. 500 కోట్ల రూపాయల పెట్టుబడితో డ్రోన్ పరిశ్రమ మరియు ఫైవ్ స్టార్ హోటల్ వస్తున్నవని వాటికి సంబంధించిన నైపుణ్యం యువతకు కలిగి ఉండాలని కావున ఆ విధంగా ఆలోచించుకొని ఉద్యోగాలు సాధించాలని మంత్రి తెలిపారు. త్వరలో నైపుణ్య శిక్షణ కు సంబంధించిన సంస్థ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో యువత మన దగ్గర ఉన్న పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు విద్యార్హతలు , నైపుణ్యాలు సాధించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు యువత కు ఉద్యోగాలు ఏర్పాటు చేసే ఆలోచనలతో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఆఫీస్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంత్రి టి.జి. భరత్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు కళాశాల లో పోలీసు వారు ఏర్పాటుచేసిన కర్నూలు నగర ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి పరిశీలించారు మరియు కళాశాల ఎన్సిసి బాలికా విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ పరిశీలించారు మరియు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ జాబ్ వేళా సమావేశానికి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆనంద్ రాజకుమార్ , కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండయ్య , బొందెల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, స్పార్క్ ఇంచార్జ్ గిరిజరాణి పాల్గొన్నారు.

# హేమ శ్రీ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

శరీర దారుఢ్యం (ఫిట్‌నెస్) మరియు ఆరోగ్యం (వెల్‌నెస్) పట్ల ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో నంద్యాలలో ఎస్బిఐ కాలనీ నందు హిమబిందు ఆధ్వర్యంలో "హేమ శ్రీ వెల్‌నెస్ సెంటర్ ఫిట్‌నెస్ అండ్ వెల్‌నెస్ హబ్" ప్రారంభమైంది. 2021 నుండి సేవలు అందిస్తున్న ఈ సెంటర్ నూతన భవనంలో ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై, సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రస్తుత జీవనశైలిలో ఫిట్‌నెస్ సెంటర్‌ల అవసరం ఎంతైనా ఉందన్నారు. " హేమశ్రీ వెల్‌నెస్ సెంటర్, 'బరువు తగ్గాలా? బరువు పెరగాలా? – వీ కేర్ ఫర్ యు ...' అనే నినాదంతో ప్రజలకు పూర్తి ఆరోగ్య సేవలు అందించడానికి కృషి చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు. సెంటర్ నిర్వాహకులు శ్రీమతి హిమబిందు మాట్లాడుతూ ఈ వెల్‌నెస్ హబ్ ద్వారా నంద్యాల ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ఫిట్‌నెస్ మరియు వెల్‌నెస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఈ సెంటర్ ఉదయం 6:00 గంటల నుండి ఉదయం 10:00 గంటల వరకు సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం టిడిపి నాయకులు శివ కుమార్, డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, జోసఫ్, ఆలీమ్ మరియు స్థానిక నాయకులు, అభిమానులు, సెంటర్ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అయ్యప్ప 46వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



**పల్లె వెలుగు నంద్యాల.**

శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నంద్యాలలో నిర్వహించిన 46వ మండల దీక్షా శిబిరం మరియు పడిపూజ కార్యక్రమం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి దీక్ష కేవలం భక్తి మార్గానికే పరిమితం కాదని, దీక్షలో ఉన్న ప్రతి అయ్యప్ప మాలధారణ భక్తుడు సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తారని కొనియాడారు. "స్వామి సన్నిధానంలో కుల, మత, వర్గ విభేదాలు మరుగునపడి, మానవత్వం, సమభావం, సేవా భావం అనే మహత్తర సందేశం ప్రపంచానికి అందుతుంది," అని పేర్కొన్నారు. అయ్యప్ప దీక్షలో పాటించే కఠిన నియమాలు, పద్దతులు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, ఈ నిష్ఠనే ప్రజా జీవితంలో కూడా పాటిస్తే, పది మందికి సేవ చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రతి అయ్యప్ప భక్తుడిలో ఉన్న స్వామి వారి సేవా స్ఫూర్తిని ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాలకు ప్రజలు చూపే శ్రద్ధ, భక్తి అభినందనీయమన్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి పవిత్రమైన కార్యక్రమాలు నిరంతరం జరగడం నంద్యాలకు శుభసూచకమని తెలిపారు. ఈ 46వ మండల దీక్షా శిబిరాన్ని, పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం సభ్యులను, నిర్వాహకులను ఫిరోజ్ ప్రత్యేకంగా అభినందించారు. ?ఈ కార్యక్రమంలో పూజారి , గోపి స్వామి , గంగిశెట్టి శ్రీధర్ , నాగ రాజు , బవీరి శెట్టి శ్రీధర్ , లక్ష్మయ్య గురుస్వామి , పత్తి సుబ్బయ్య , రామలింగా రెడ్డి , చెన్నపు రెడ్డి , శ్రీరామ్ మూర్తి , జనార్దన్ , చలం బాబు , ఖండే శ్యామసుందర్ లాల్ , ఉప్పరి సురేష్ కుమార్ , మధు , కిరణ్ మరియు శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తేమ శాతాన్ని పరిశీలిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్





**భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:**

సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి, రేగొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. సెంటర్ల సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్ పిపిసీ ఇన్‌చార్జ్‌లకు కొనుగోలులో సూచనలు జారీ చేశారు. రైతులు తీసుకు వచ్చే ధాన్యంలో రోజువారి తేమ శాతాన్ని ఖచ్చితంగా పరిశీలిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ కాగానే టాబ్ ఎంట్రీలను 24 గంటల్లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్వయంగా మాయిచ్చర్ అప్డేట్ రిజిష్టర్, రోజు వారి కొనుగోలు రిజిష్టర్లను పరిశీలించి రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో డిసిఓ వాల్య నాయక్, ఎసి ఎస్వో వేణు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ రాజు, రేగొండ ఆర్ఐ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 08-12-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....**

1.కొలిమిగుండ్ల మండలం మదనంతాపురం గ్రామానికి చెందిన కొండారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి మొదలగువారు వారి పొలమునకు రాస్తా ఉన్న నా పొలంలో వేసిన పంటను నాశనం చేస్తూ దౌర్జన్యంగా నా పొలంపై వెళ్తూ నాకు నష్టం కలగచేయుచున్నారు. నాకు న్యాయం చేయండని అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2.నంద్యాల పట్టణంలోని బైరమల్ వీధి నందు మా ఇంటిని షాప్ కొరకు లలిప్ అను వ్యక్తికి బాడుగకు ఇచ్చాము. కానీ బాడుగ ఇవ్వకుండా షాప్ ఖాళి చేయకుండా మా పైన దాడి చేయుచున్నాడు. నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన సత్యనారాయణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3.నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామం నందు అసాంఘిక కార్యకలాపాలు మరియు గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్న వ్యక్తులకు అండగా ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన మధుశేఖర నాయుడు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4.సంజామల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన ఎన్. వెంకటరెడ్డి అనే వ్యక్తి మాకు కిసాన్ సభలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా దుర్భాషలాడి భయభ్రాంతులకు గురిచే స్తున్నాడని నాకు న్యాయం చేయండని ఎం. లక్ష్మయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ స్పందించి త్వరతగాతిను సమస్యలు పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు.

# నంద్యాల ఐఎంఏ ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**నంద్యాల మత సామరస్యానికి ప్రతీక: తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎన్ఎండి ఫిరోజ్**

**అత్యున్నత మానవతా విలువలు బోధించిన మహనీయుడు జీసస్: డాక్టర్ రవి కృష్ణ**

**మనుష్య లోకాన్ని రక్షించడానికి క్రీస్తు జన్మించాడు : డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్.**

**డాక్టర్ రాజశేఖర్ రచించి, రూపొందించిన మహిమోన్నతుని జననం వీడియో గీతాన్ని ఆవిష్కరణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**




నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో,నంద్యాల క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఏ నం ద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రావు అధ్యక్షతన, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కె.ఈ.పి. వీ. రాజశేఖర్, సభ్యులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిషోర్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ రూఫస్, డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ మోనాలిసా వాద్య సంగీత బృందం సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతలను అలరించాయి. కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్ ప్రధాన వక్తగా పాల్గొని క్రిస్మస్ పర్వదిన సందేశాన్ని అందించారు. ఆండ్రూస్ జేసుదాస్ మాట్లాడుతూ మానవ లోకాన్ని రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని,మానవాళిని కాపాడడం కోసం సిలువ వేయబడి రక్తం చిందించారని, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయపడే గుణం అలవర్చుకోవాలని అన్నారు. ఎన్.ఎం.డి.ఫిరోజ్,డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలను పరస్పరం గౌరవించడం అవసరమన్నారు. తమ తండ్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలో మతసామరస్యం నెలకొల్పడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. క్రీస్తు ప్రేమ తత్వాన్ని, క్షమాగుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి వేడుకలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహించుకోవడం మతాల మధ్య ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు. మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత విలువలు జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి ప్రసంగించారు. వేడుకలలో ముగింపుగా అతిధులు, ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ గీతాల నేపథ్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల తరపున ఎన్ఎండి ఫిరోజ్, ప్రధాన వక్త డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల క్రిస్టియన్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల, డాక్టర్ రూఫస్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఎస్తేర్ వందన, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా,నంద్యాల ఐఎంఏ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 292 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని. అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన కలెక్టర్, రీఓపెన్ అయిన 592 దరఖాస్తులను ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ఎల్ఏ లో ఉన్న 1,797 దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ అర్జీల ఆడిట్‌ను నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు ప్రగతి దశను అధికారులు స్వయంగా పర్యవేక్షించి ఆలస్యానికి తావు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజా నమ్మకాన్ని మరింత బలపరచాలని కలెక్టర్ తెలిపారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

పాణ్యం మండలం సుగాలిమెట్టకు చెందిన కత్రవత్ శేషిబాయి తమ పూర్వీకుల నుండి సాగు చేస్తున్న సర్వే నెం.430లోని రెండు ఎకరాల భూమిని ఆన్లైన్‌లో నమోదు చేసి, అడంగల్ మరియు పాస్‌బుక్ జారీ చేయవలెనని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. సంజాముల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ఎం. సుశీలమ్మ తనకు పీఎం-కిసాన్, ఎన్టీఆర్ రైతు భరోసా నిధులు ఇప్పటివరకు అకౌంట్‌లో జమ కావడం లేదని తెలుపుతూ, సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దొర్నిపాడు మండలం క్రిస్టిపాడు గ్రామానికి చెందిన పి. శివశంకర్ రెడ్డి సర్వే నెం.350/1లో 0.15 సెంట్లు, సర్వే నెం.350/2లో 1.63 సెంట్లు కలిపి మొత్తం 1.78 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, అందులో 1.58 సెంట్లు మాత్రమే ఆన్లైన్‌లో నమోదు అయ్యాయని, మిగతా భూమిని కూడా ఆన్లైన్‌లో ఎంటర్ చేయవలసిందిగా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గ్రామాల్లో స్థానిక సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

## డీలర్ షాపులపై చర్యలు తీసుకోవాలి కెవిపిఎస్ నాయకుల డిమాండ్




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 8**

ఆదోని మండలం పరిధిలో సంతేకుడ్లూర్ సమస్యలపై ప్రజలతో సంతకాల సేకరణ చేసి పబ్లిక్ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ గారికి కెవిపిఎస్ బృందంతో వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో రేషన్ షాపులో డబ్బాతో తూకాలు వేస్తున్నారని, దాని వల్ల ఒక కుటుంబానికి మూడు కేజీల దాకా తక్కువ వస్తున్నాయని అన్నారు. గతంలో రెవెన్యూ అధికారకు విన్నవించిన పట్టించుకునే నాధుడు లేరని, ఇప్పటికైనా సబ్ కలెక్టర్ గారు వెంటనే స్పందించి డీలర్ షాపులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దళిత కాలనీకి ప్రభుత్వం నుండి పాఠశాలకు స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.తిక్కప్ప, మండల నాయకులు పరమేష్,కోసిగి ఈరన్న, నాగరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు పెంపొందించుకు నేందుకు ఐగాట్ కర్మయోగి యాప్ ముఖ్య భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ సమావేశ భవనంలో ప్రజా అర్జీల స్వీకరణ అనంతరం పలు శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్‌ఓ రాము నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవసరమైన ప్రవర్తనా నియమాలు, సిసిఏ రూల్స్ వంటి కోర్సులు ఈ యాప్ ద్వారా వీడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీడియోలు చూసిన తర్వాత వచ్చే ప్రశ్నావళికి సమాధానాలు ఇస్తే ఉద్యోగి పేరుతో సర్టిఫికెట్ జారీ అవుతుందని చెప్పారు. ఈ అంశంపై రానున్న కలెక్టర్ల సమావేశంలో కూడా చర్చ జరగనున్నందున, జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రయోజనం పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో ఐగాట్ కర్మయోగి యాప్‌లో ఉద్యోగుల పురోగతిని సిఎఫ్‌ఎంఎస్ ఐడీలకు అనుసంధానం చేయడంతో పాటు, వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరుపై కూడా ఇది ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీ రాజ్ ఈఈ, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిఈఓ అత్యధిక కోర్సులు పూర్తి చేయడం ద్వారా మంచి ప్రదర్శన కనబర్చారని వారికి అభినందనలు తెలిపారు.

**కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు – పెండింగ్ నివారణకు సూచనలు**

కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె పి ఎల్ ఎస్) అప్డేట్ విషయంలో మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 3, పోలీసు శాఖకు 12, విద్యుత్ శాఖకు 3, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖకు 3 పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించిన కలెక్టర్, వీటిని అత్యవసరంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.శాఖలన్నీ కాగితరహిత కార్యాలయాల వైపు అడుగులు వేయాలి.జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్నీ వందశాతం ఈ–ఆఫీస్ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఈ–ఆఫీస్ ద్వారానే పంపించాలని, ముఖ్యంగా రెవెన్యూ విభాగంలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు ఈ–ఆఫీస్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా కాగితరహిత కార్యాలయాలుగా రూపుదిద్దుకోవచ్చని పేర్కొన్నారు.

**ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలి**

జిల్లాలో ఇప్పటి వరకు సర్వే శాఖ ద్వారా లక్షకు పైగా, కలెక్టరేట్ ద్వారా 55 వేల డాక్యుమెంట్లు ఏజెంట్ స్పేస్‌లో అప్లోడ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే ఇరిగేషన్, రిజిస్ట్రేషన్, దేవాదాయ, వాణిజ్య పన్నులు, కాలుష్య నియంత్రణ, విద్యా శాఖ, టౌన్ ప్లానింగ్, మైనారిటీ సంక్షేమం తదితర శాఖలు ఏ ఒక్క డాక్యుమెంట్ కూడా అప్లోడ్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్‌ను క్లియర్ చేయాలని ఆదేశించారు.

**అపార్ ఐడీ పురోగతిని వేగవంతం చేయాలి**

అపార్ ఐడీల సక్రమ అభివృద్ధి అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మహానంది, పగిడ్యాల, బేతంచర్ల, జూపాడుబంగ్లా, శ్రీశైలం మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. విద్యాశాఖ 95 శాతం, ఇంటర్మీడియట్ శాఖ 90 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:**

అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే "తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (%వీజజ%) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, డీఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లెట్ ఆహార పదార్థాలు స్టాలును పరిశీలించిన జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:**

ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెల్పూర్ మిల్లెట్ ఆహార పదార్థాల స్టాలును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాల్ నిర్వహకులు ఉమాదేవి, లావణ్యలను ఆహార పదార్థాలు విక్రయాలు ప్రస్తుత స్థితి, వినియోగదారుల స్పందన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో, ఉత్పత్తి నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యాపార అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.స్వచ్ఛమైన ఆహారం ఆరోగ్యకర జీవనం లక్ష్యంగా మిల్లెట్ ఉత్పత్తులను మరింత మందికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:**



జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అధికం గా వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, సంబంధిత విభాగాల సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యా లయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పౌర సరఫరాలు, సహకార, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సందర్భంగా రైతుల నుండి వరి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరి రాబడి గరిష్ట స్థాయికి చేరుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ, ఆలస్యం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కేంద్రాలకు తెస్తున్న వరిలో తేమ శాతం ప్రతిరోజు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీలు, తూకాలు, రిజిస్టర్లు ఇతర సామగ్రి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే 24 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయబడతాయని, ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. పీక్ సీజన్ సమయంలో ప్రత్యేక నిఘా బృందాలు ఫీల్డ్‌లో నిరంతరం పర్యటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి ప్రజలకు నేరుగా సేవ చేసే గొప్ప బాధ్యత

## - గ్రామ ప్రజలందరి సంఘీభావంతో ఏకగ్రీవ సర్పంచ్ నిర్ణయం ప్రజాస్వామ్యంలో మంచి సాంప్రదాయం..
## - ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామ ప్రజలకు సేవ చేయాలి..
## - ఏకగ్రీవ కాంగ్రెస్ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:**

గ్రామాలల్లో సర్పంచ్ పదవి ప్రజలకు నేరుగా సేవ చేసే గొప్ప బాధ్యత అని, ప్రజలందరి సంఘీభావంతో ఏకగ్రీవ సర్పంచ్ నిర్ణయం ప్రజాస్వామ్యంలో మంచి సాంప్రదాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మొదటి, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన



18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లందరికీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషమన్నారు. ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్‌లు కీలక పాత్ర





పోషించాలన్నారు.అనంతరం ఎమ్మెల్యేతో మండలాల వారిగా సర్పంచ్ లు గ్రూపు ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# నన్నూరులో రేషన్ సమస్యపై డీఎస్‌వో విచారణ

- అదనపు షాపుల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ
- ప్రజల శ్రేయస్సే ముఖ్యం: జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శివరామ్



పల్లె వెలుగు ఓర్వకల్ రిపోటర్

గ్రామ ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు జిల్లా పౌరసరఫరాల శాఖ (డీఎస్‌వో) అధికారి శివరామ్ అన్నారు. నన్నూరు గ్రామంలో రేషన్ షాపుల ఏర్పాటు సమస్యపై సోమవారం ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల నుంచి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రస్తుతం ఉన్న 4 రేషన్ షాపులు పాత ఊరిలోనే ఉన్నాయని, దీనివల్ల బంగ్లా కాలనీ, బైరెడ్డి కాలనీ, రాగ మయూరి కాలనీ వాసులు సరుకుల కోసం 2 కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని వాపోయారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు అదనంగా 2 రేషన్ షాపులు కేటాయించాలని గత వారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన డీఎస్‌వో శివరామ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక హాసన్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్. షంషుద్దీన్, నాయకులు మొల్ల మాబు, అయ్యన్న, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ లో భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

రైతుల భూములను పరిశీలన చేసి సమస్యను గుర్తించి రైతులకు న్యాయం చేయండి

భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న

పల్లె వెలుగు ఓర్వకల్ రిపోర్టర్ :



సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న రామకృష్ణ రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ మండలంలోని భూములను ఏపీఐఐసీ సంస్థకు బదలాయించి అనేక సంవత్సరాలు అవుతున్నా నేటికీ వెనకబడిన తరగతికి చెందిన రైతుల భూములకు నష్టపరిహారం రాక నానా అవస్థలు పడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో పలుకుబడి కలిగిన కొంతమంది మాట విని ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటూ కోర్టుకు వేశామంటూ మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారిగా రైతుల బాధలను గమనించి వారి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం.

## నంద్యాల శక్తి టీం సభ్యులు.

మహానంది, పల్లె వెలుగు




అత్యవసర సమయంలో మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని నంద్యాల శక్తి టీం సభ్యులు డీఎన్ ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వన్ స్టాప్ సెంటర్,7993485111, 181,1930,1098, నెంబర్ల గురించి వివరించారు.వారు మాట్లాడుతూ.. మహిళలు, ప్రతి ఒక్క విద్యార్థిని శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే మీ రక్షణ మీ చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్‌ను తమ తల్లిదండ్రుల ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ శిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 6 గురి అర్జీదారులను వ్యక్తిగతంగా కలుసుకున్నారు. వారి సమస్యలను వివరంగా తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ద్వారా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వినతులను నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించేలా సూచనలు జారీ చేశామని



పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతగా పనిచేస్తున్నట్లు ఎస్పీ స్పష్టంచేశారు.





# సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయండి

- రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

భూపాలపల్లి డిసెంబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం ఉదయం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం పాత నాయకులు, కొత్త నాయకులు అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



# 11న కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక

## ఏకగ్రీవమ,ఎన్నికల?

దొర్నిపాడు డిసెంబర్ 8 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవమవుతుందా లేక ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే ఈనెల 11న దొర్నిపాడు మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోజరుగుతుందని ఎంపీడీఓ సావిత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,చాకరాజువేముల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీకి చెందిన అచుకట్ల అల్లామహమ్మద్ కోఆప్షన్గా ఉండేవారు. ఆయన అక్టోబర్ 13న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో ఖాళీ అయిన ఆయన స్థానానికిఈనెల 11న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన. అభ్యర్థుల ప్రకటన, ఉపసంహరణ, కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక, వాటి ప్రకటణ అనంతరం ప్రమాణా స్వీకారం ఉంటుందన్నారు.


### టాస్ వేస్తారా ఏంటీ!

మండలంలో ఉన్న ఏడు ఎంపీటీసీల స్థానాలకు గాను వైఎస్సార్సీపీ అభ్యర్థి చాకరాజువేముల గ్రామ ఎంపీటీసీ ప్రాజహాన్ రాజీనామా చేశారు. ప్రస్తుతం ఉన్న ఆరుగురిలో వైఎస్సార్సీపీ తరపున గుండుపాల అమర్నాథ్రెడ్డి(ఎంపీపీ) %% అర్జునాపురం పార్వతీ, దొర్నిపాడు లక్ష్మీదేవి ఎంపీటీసీలుగా ఉన్నారు. అలాగే టీడీపీ తరపున రామచంద్రాపురం రాధ, క్రిష్టిపాడు మహబూబ్బాషా ఇద్దరు ఎంపీటీసీలు ఉండగా డబ్ల్యూ గోవిందిన్నె ఎంపీటీసీ శ్రీనివాసులు టీడీపీ అభ్యర్థిగాఉన్నాడు. ప్రస్తుతం వైఎస్సార్స్పికి ముగ్గురు, టిడిపికి ముగ్గురు ఉండగా వీరిలో ఎవరు ఏ పార్టీకి మద్దతు ఇస్తే ఆ పార్టీ అభ్యర్థి కోఆప్షన్ నెంబర్ గా ఎన్నికవుతారు ఎవరు ఏ పార్టీకి మద్దతు ఇచ్చుకోకుంటే ఇరు పార్టీలకు సమానం అవుతాయి. దీంతో టాస్ వేసి ఫలితం ప్రకటిస్తారో వేచి చూడాల్సిందే

# డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

- పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి
- మున్సిపల్ అధికారుల సమీక్షలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శేషాద్రి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



జిల్లాలో డిసెంబర్ 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అధికారులను కోరారు. సోమవారం జిల్లా న్యాయ సేవా సదన్ భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచనల మేరకు మున్సిపల్, సచివాలయ అధికారులతో లోక్ అదాలత్ నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, భూసేకరణ, పన్నుల (టాక్స్) కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని అన్ని కోర్టుల ప్రాంగణాల్లో ప్రతిరోజూ 'ప్రీ-లోక్ అదాలత్' సిట్టింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్లు

### నియోజకవర్గ ఇంచార్జ్ఎర్రకోట రాజీవ్ రెడ్డి ,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 7

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి కి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ప్రధాన డిమాండ్స్ ను యూనియన్ సభ్యులు వివరించారు.అందులో ఐక్యవేదిక ప్రతినిధులు తమ సమస్యలు, డిమాండ్లుఅన్యాయంగా నిలిచిపోయిన వేతన సవరణలు, గ్రాట్యుటీ, రిటైర్మెంట్, భీమా, ఉద్యోగ భద్రత వంటి అత్యవసర అంశాలను వివరించారు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయం కోసం మా గళం ఆగదు. పోరాటం ఆగదు.ఉద్యోగుల హక్కులు వారి భవిష్యత్తు వారి కుటుంబాల భద్రత కు వైస్సార్సీపీ పార్టీ అండగా ఉంటుంది అని ప్రకటించారు. న్యాయం జరిగే వరకూ ఉద్యోగులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టా రంగయ్య మాజీ మునిసిపల్ చైర్మన్ షబ్బీర్ మాజీ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తిషాబుద్దీన్, ప్రభాకర్, దొరబాబు, గిడ్డాయ్యఅగ్రహారం రాము, రాళ్లదొడ్డి చాంద్ బాషా, నూర్ బాషా వైఎస్సార్సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పరుగు పోటీలలో పతకాల వీరుడు గ్రామీణవాసి..

### మొగలి వెంకటరామిరెడ్డి,,,,,



నందవరం పల్లె వెలుగు డిసెంబరు 08

పరుగు పోటీలలో సౌత్ ఏషియన్ అథ్లెటిక్స్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించి ఇప్పుడు కే లో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో బంగారు పతకం సాధించి మొగలి వెంకట రామిరెడ్డి దేశానికే గర్వకారణంగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా నందవరం మండలం హలహర్వి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి,ఉమా దంపతుల కుమారుడు మొగలి వెంకటరామిరెడ్డి పరుగు పోటీలలో భాగంగా నాల్గవ సౌత్ ఏషియన్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 సంవత్సరంలో కాంస్య పతకం మరియు 40వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 సంవత్సరంలో రెండు గోల్డ్ మెడల్ సాధించాడు.అలాగే కే లో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో ఈనెల 4వ తేదీన 800 మీటర్ల పరుగు పోటీలో 1:51.62 సెకండ్లలో ముగించి మొదటి స్థానంలో బంగారు పతకం సాధించాడు.రాంచీ వేదికగా జరిగిన నాలుగో దక్షిణ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో 800 మీటర్ల పరుగు పోటీలో 1:52.37 సెకన్లలో ముగించి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించడం విశేషం.ఈ సందర్భంగా మొగలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పతకాలను సాధించడంలో మా గ్రామానికి చెందిన కోచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో చిన్నప్పటి నుంచి శిక్షణ పొందానని కోచ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. దేశం కోసం మరిన్ని పతకాలు సాధించడానికి కృషి చేస్తానని మా గ్రామ ప్రజలు అభినందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం కోచ్ మల్లికార్జున మాట్లాడుతూ నా శిక్షణ లో మొగలి వెంకట్ రామిరెడ్డి శిక్షణ పొంది పతకాలు సాధించడం నాకు ఆనందంగా ఉందని,గత మూడు సంవత్సరాల నుంచి నా ఆధ్వర్యంలో ఆర్మీ సోల్జర్స్ కు 26 మంది ఎంపికయ్యారని అన్నారు.2030 సంవత్సరంలోపు వంద మంది ఆర్మీ సోల్జర్ లను దేశానికి అందించడమే నా లక్ష్యమని తెలిపారు.అనంతరం పతకాలను సాధించిన మొగలి వెంకటరామరెడ్డిని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న,గ్రామ ప్రజలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ మృతి



తొండూరు మండలం డిసెంబర్ 8 పల్లె వెలుగు

కడప జిల్లా తొండూరు: రోడ్డు ప్రమాదంలో మహిళా ఉద్యోగి మృతి .. తొండూరు మండలం మదూరు గ్రామం సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళా ఉద్యోగి మృతి చెందింది. తొండూరు తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న కుమారి రోడ్డు ప్రమాదంలో మరణించింది. లారీ టైరు ఆమెపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బస్సులో బోధన.. శస్త్రచికిత్సలపై అవగాహన





### – కర్నూలు జీజీహెచ్‌లో 'జాన్సన్ అండ్ జాన్సన్' ప్రత్యేక బస్సు ప్రారంభం

### – పీజీలు, జూనియర్ సర్జన్లకు అత్యాధునిక పద్ధతుల్లో శిక్షణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లకు అత్యాధునిక శస్త్రచికిత్స పద్ధతులపై శిక్షణ ఇచ్చేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)కు సోమవారం ప్రత్యేక బస్సు చేరుకుంది. 'జాన్సన్ అండ్ జాన్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ వీల్' ఆధ్వర్యంలో రూపొందించిన ఈ బస్సును ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పీజీ విద్యార్థులకు, వైద్యులకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకే ఈ బస్సు వచ్చిందన్నారు. ఆసుపత్రిలోని ఓల్డ్ గైనిక్ బ్లాక్ వద్ద సోమ, మంగళవారాల్లో (డిసెంబర్ 8, 9) రెండు రోజుల పాటు ఈ బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇందులో జనరల్ సర్జరీ, లాప్రోస్కోపిక్, గైనకాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్ శస్త్రచికిత్సలపై అవగాహన కల్పిస్తారన్నారు. ముఖ్యంగా పేగుల ఆపరేషన్లలో వాడే స్టాప్లర్లు, వివిధ రకాల కుట్లు వేయడంపై ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.

కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ.. ఈ స్కిల్ ల్యాబ్ బస్సు ద్వారా లైవ్ టిష్యూ, సిములేటర్ల సాయంతో వైద్యులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ లభిస్తుందన్నారు. జూనియర్ సర్జన్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, జాన్సన్ అండ్ జాన్సన్ రీజనల్ మేనేజర్ ఎం. మురళీకృష్ణ, ప్రతినిధులు జగదీష్, రిషి కుమార్, పీజీలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## మిరపలో ఆంత్రక్నోజ్ తెగులు నివారణ..







### మండల వ్యవసాయ అధికారి శివశంకర్





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 8

ఎమ్మిగనూరు మండలంలో కె. నాగలాపురం గ్రామంలోని మొక్కజొన్న, మిరప మరియు వరి పొలాలను ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మహమ్మద్ ఖాద్రి, ఎమ్మిగనూరు మండల వ్యవసాధికారి శివశంకర్,వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు సందర్శించడం జరిగింది. ముఖ్యంగా వరి పంట కోత, కంకి దశలో ఉంది.ఈ పంటకు మాని పండు తెగులు ఆశించడం గమనించడమైనది. దీని నివారణకు ప్రొపి కొనజోల్ ఒక మిల్లీ లీటరు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు గమనించడం జరిగింది. ఈ పురుగు సుడులలో ఉండి అంకురం తినడం వల్ల పెరుగుదల తగ్గిపోతుంది. ఈ పురుగు నివారణకు ఎమామెక్టీ న్ బెంజోయేట్ 0.3 గ్రాములు ఒక లీటర్ నీటిని కలుపుకొని మొక్కల సుడులలో పడేటట్టు వేసుకోవాలి. అలాగే మిరప పంటలో కాయల మీద అంత్రక్నో జ్ తెగులు ఆశించడం గమనించడమైనది.ఈ తెగులు ఆశించిన కాయల మీద చిన్నటి మచ్చలు ఏర్పడి, అవి పెద్దవిగా మారి కాయ మొత్తం తెల్లగా మారును. ఈ తెగులు నివారణకు డైఫెన్ కొనజోల్ అనే మందును ఒక మిల్లీ లీటరు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి. అలాగే మిరప పంటలో పొలం చుట్టూ ఉన్న పార్టీనియం గడ్డిని తీసివేయాలి.ఈ గడ్డి వల్ల వివిధ వైరస్ తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున ఈ గడ్డి మొక్కను తీసి నాశనం చేయాలి.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు నాగరాజు పాల్గొన్నారు

## రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ పదవికి ప్రమాణ స్వీకారం





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 8

కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు చేనేత సామాజిక వర్గానికి చెందిన చేనేత కార్మికుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మరియు పార్టీ క్లస్టర్ ఇన్ చార్జ్ గా సేవలందించిన కామార్తి మిన్నప్ప , నూతనంగా రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కామార్తి మిన్నప్ప మాట్లాడుతూ చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కీలక అవకాశాన్ని కల్పించిన కూటమి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఎల్లప్పుడూ ప్రోత్సాహంతో నిలబడ్డ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.చేనేత వర్గ ప్రజల సంక్షేమం, వారి ఆర్థిక శ్రేయస్సు కోసం ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ, ప్రజా సేవలో మరింత చురుకుగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చేనేత రంగం కోసం తన పదవి మరింత బాధ్యతను కలిగించిందని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లో విస్తరణ, మరియు చేనేత కార్మికుల కోసం శ్రేయోభిలాషి చర్యల్లో ముందుండబోతున్నట్లు ఈ సందర్భంగా కామర్తి మిన్నప్ప తెలియజేశారు





## మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సంభాషణ

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 8

నందవరం మండలం మాచపురం గ్రామం నుండి సర్పంచ్ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు గాలెన్న శాంతిరెడ్డి, మల్లికార్జున, సోమశేఖర్
మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సంభాషణ జరిపారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ యువ నాయకులు అయిన రాజీవ్ రెడ్డి కి ఎమ్మిగనూరు ఇన్చార్జ్ పదవి రావడం పట్ల తమ హృదయపూర్వక ఆనందాన్ని వ్యక్తం చేశారు. "రాజీవ్ రెడ్డి అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సేవ పట్ల ఉన్న ఆరాటం మమ్మల్ని ఎంతో ప్రేరేపించింది. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ బలం పెంచడంలో, ప్రజలకు మరింత చేరువ కావడంలో మేం సంపూర్ణ శక్తితో కష్టపడతాం" అని వారు తెలిపారు

## ప్రయాణికులతో కండక్టర్ వాగ్వివాదం..

### అవస్థలు పడ్డ ప్రయాణికులు.. భారీగా ట్రాఫిక్ జామ్..





మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె మెట్ట వద్ద నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులో ప్రయాణానికి మహిళలకు, కండక్టర్కు వాగ్వివాదం జరగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గిద్దలూరు డిపో ఏపీ 27 %ఒ% 0121చెందిన బస్సు కండక్టర్ అతివాదంతో వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు తీవ్ర అవస్థలు పడ్డారు. వివరాల్లోకెళితే గాజుల పల్లె పెట్రోల్ బంక్ వద్ద మహిళలు బస్సు ఆపగా ఆపకుండా గాజులపల్లి మెట్ట వద్ద ఆపడంతో మహిళలు కండక్టర్ తో వాగ్వాదానికి దిగారు. దీనితో ఆగ్రహించినా కండెక్టర్ తమ బస్సుతోపాటు తోటి ఆరు బస్సులను నడిరోడ్డు మీదే అక్కడికక్కడే నిలిపి వేశాడు. దీంతో సుమారు రెండు గంటల పాటు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. బస్సులలో ఉన్న ప్రయాణుకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని కండక్టర్, ప్రయాణికులతో మాట్లాడి సమస్యను సద్దుమణిగించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. దీంతో రాకపోకలు కొనసాగాయి.

### బస్సులు ఆపేలా యజమాన్యం చర్యలు తీసుకోవాలి..



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మెయిన్ రెండు సెంటర్లలో బస్సులు ఆపే విధంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు. మండలంలోనే అతిపెద్ద గ్రామమైన గాజులపల్లిలో పెట్రోల్ బంక్ వద్ద ఒక స్టాప్, అక్కడ నుండి ఒక కిలోమీటర్ దూరంలో చుట్టుపక్కల అన్ని గ్రామాలను కలిపే గాజులపల్లె మెట్ట మెయిన్ సెంటర్ వద్ద బస్సులు ఆపే విధంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో మెయిన్ సెంటర్ ల వద్ద బస్సులు ఆపకుండా తమదైన శైలిలో వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు.

# సచివాలయ సేవల్లో పురోగతి సాధించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### స్క్రబ్ టైఫస్‌పై గ్రామ స్థాయిలో అవగాహన తప్పనిసరి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.




జిల్లాలోని సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్డిలతో గ్రామ సచివాలయ సర్వీసులు మరియు స్వామిత్వ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిటిజన్ ఈ-కెవైసీ విషయంలో నంద్యాల (అర్బన్), పాములపాడు, పగిడ్యాల, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, కొలిమిగుండ్ల, సిరివెళ్ల, చాగలమర్రి, బనగానపల్లె (రూరల్), ఆత్మకూరు మండలాల్లో పురోగతి తగ్గిందని, ఈ నెల 12లోపు పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్ విఠౌట్ ఆధార్ నమోదు విషయంలో రుద్రవరం, బండి ఆత్మకూరు మండలాల్లో అధిక పెండింగ్ ఉన్నందున మహిళా కార్యదర్శులతో సమన్వయం చేసి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పాన్ అప్డేషన్‌లో నంద్యాల (అర్బన్), కొలిమిగుండ్ల, మహానంది, ఉయ్యాలవాడ మండలాల్లో పెండింగ్ ఉన్నదని, లక్ష్యాన్ని సమయానికి పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతాన్ని మెరుగుపరచాలని, రీవెరిఫికేషన్ ఆఫ్ జియో కోఆర్డినేట్స్‌లో ఇంకా 971 పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తిచేసి జిల్లాను మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. జియో కోఆర్డినేట్స్, కౌశలం, మ్యాండేటరీ బయోమెట్రిక్స్ వంటి అంశాల్లో వందకు వంద శాతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లికి వందనం పథకంలో నగదు జమ కాకుండా ఉన్న అర్హులకు ఎన్పిసిఐ ఖాతాలు తెరిపించి చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నంద్యాల (అర్బన్), సిరివెళ్ల, డోన్, బనగానపల్లె మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ పరిశీలనలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

### స్క్రబ్ టైఫస్‌పై తప్పనిసరిగా అవగాహన

స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యవసాయ క్షేత్రాల్లో ఉండే సూక్ష్మ కీటకం కాటు వల్ల వస్తుందని, చర్మంపై నల్ల మచ్చ, దద్దుర్లు, తీవ్రమైన జ్వరం, నీరసం, తలనొప్పి, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని కలెక్టర్ వివరించారు. ఈ వ్యాధిని ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చని, నిర్ధారణ అనంతరం డాక్సీసైక్లిన్, ఏజిథ్రమైసిన్ టాబ్లెట్లతో చికిత్స పొందవచ్చని తెలిపారు. మండల స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు.

### స్వామిత్వం కార్యక్రమంలో వేగవంతమైన పురోగతి

స్వామిత్వా వెక్టరైజేషన్ ప్రక్రియను నిష్పత్తి తగ్గకుండా వేగంగా పూర్తిచేయాలని, 9(2) నోటీసులను త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పగిడ్యాల, గోస్పాడు, బనగానపల్లె, బండి ఆత్మకూరు మండలాల్లో పురోగతిని సాధించాలన్నారు.

## మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్‌గా కె. ప్రవీణ్ బాబు నియామకం

పోరుమామిళ్ల.డిసెంబర్ 8( పల్లె వెలుగు)



మాల మహానాడు రాష్ట్ర కమిటీ తాజాగా బద్వేల్ నియోజకవర్గానికి యూత్ ప్రెసిడెంట్‌గా ప్రవీణ్ బాబును నియమించింది. ఈ నిర్ణయంతో ప్రాంతీయ యువతలో ఉత్సాహం వెల్లివిరిసింది. నియామకం అనంతరం ప్రవీణ్ బాబు రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు, దళితుల అభ్యున్నతి, యువత సాధికారత, సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని వెల్లడించారు. యువతను ఏకం చేసి, సామాజిక న్యాయం సాధన దిశగా బద్వేల్ నియోజకవర్గంలో కొత్త కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రవీణ్ బాబు పేర్కొన్నారు. మాల మహానాడు ధ్యేయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి, ప్రజల సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జేఏసీకి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు

## కొమర వెంకట నరసయ్య

### రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించిన టీడీపీ %-% రేపటి నుంచి ప్రత్యక్ష కార్యాచరణ

ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి డిసెంబర్ 8 :



ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు టీడీపీ నాయకుడు కొమర వెంకట నరసయ్య తెలిపారు. ఈ మేరకు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించాలని, చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక అనుబంధాలను పరిగణలోకి తీసుకొని ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేపటి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభిస్తామని, దీక్షల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొంటారని కొమర వెంకట నరసయ్య వెల్లడించారు. గ్రామగ్రామాన ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా కార్యక్రమాలు నిర్వహించనున్నామని స్పష్టంచేశారు. మీ మండలాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయమని మండపల్లి సూచించారు అన్నారు.

## రాజి మార్గం ద్వారా కేసుల పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి పి .హేమ





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 8

ప్రజలు సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ ను సంప్రదించాలని, రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునిపి. హేమ, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-చైర్మన్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, యెమ్మిగనూరు వారు సోమవారం ప్రకటనలో తెలియచేశారు. ప్రజలు తమ కేసులను కానీ, పోలీస్ వారు, న్యాయవాదులు వేసిన వ్యాజ్యాలు ఎమ్మిగనూరు కోర్టుకు సంబంధించిన కేసులకు సంబంధించిన పార్టీలు 13-12-2025న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవచ్చని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. 13-12-2025న జరగనున్న కేసుల పరిష్కారంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే న్యాయవాదులు, పార్టీలు మరియు పోలీసు అధికారులు ఎమ్మిగనూరు కోర్టు దృష్టికి తీసుకుని రాగా, చైర్మన్, మండల న్యాయ సేవాధికర సంస్థ, యెమ్మిగనూరు అధికారి వారు, వారిపై తక్షణ చర్య తీసుకోవడం జరుగుతుంది ఆదేశించారు వారు తెలిపారు.

# వందేమాతరం పాట 150 ఏళ్ల చరిత్ర

# ప్రతి భారతీయుడికి గర్వకారణం.

**పార్లమెంట్ లో ఈ అవకాశం ఇచ్చిన పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు.**

**పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉద్వేగ, సుధీర్గ ప్రసంగం.**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .**

**పల్లె వెలుగు ఢిల్లీ.**

భారత పార్లమెంట్ లో 150 ఏళ్ల సుధీర్గ చరిత్ర కలిగిన దేశ భక్తి గీతం వందేమాతరం గురించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన నా తోటి పార్లమెంట్ సభ్యులకు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మా అభిమాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని, అంటూ సోమవారం భారత పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సుధీర్గంగా, అద్భుతంగా ప్రసంగించారు.

లోక్ సభలో ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఈ దేశాన్ని మతం పరంగా విభజించండి. అక్షయ, అంటే ఎప్పటికీ తగ్గించలేనిది అని అర్థం, ఈ పాట, వందే మాతరం, అక్షయ నవమి శుభదినాన రాయబడిందని. అప్పటి నుండి, ఇది మన దేశానికి శాశ్వత గీతంగా మారిందని, ఈ దేశ భక్తి గీతం ప్రతి భారతీయుడి ధైర్యం, ఆశను సూచించే పాట అని, భారతదేశ సామూహిక స్పృహ యొక్క లెక్కలేనన్ని జ్ఞాపకాలను సూచించే పాట అని,

గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ 1896 లో కాంగ్రెస్ సమావేశంలో ఈ పాటను పాడారని, అప్పటి నుండి ఇది ప్రవేశించిందని, అప్పుడు వేలమంది ప్రజలు వందేమాతరం నినాదాలతో బెంగాల్ విభజన సమయంలో మార్చ్ చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు.

ఇది భారతదేశ రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిన సమయమని, మన గౌరవనీయ ప్రధానమంత్రి ఈరోజు ప్రస్తావించినట్లుగా మనం ఎప్పటికీ మర్చిపోకూడదని, మంచి వ్యక్తులు, అలాంటి వారిలో ఒకరు మేడం వికాజీ, ఆమె విదేశాలలో వందేమాతరం ఉన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని, సర్ మదన్ అసూయ, అతను పలికిన చివరి మాట భయం నుండి కాదు, కానీ అది గొప్ప భక్తితో కూడుకున్నదని, అదే వందేమాతరం అని, సావర్కర్ జీని కాలాపానికి పంపి, చావుకు తీసుకువచ్చారనీ. ఆరంభం నుండి అతను పలికిన ఏకైక పదం వందేమాతరమని, ఆంధ్రప్రదేశ్ లోని ఒక చిన్న గ్రామం పెద్దకారాయపల్లి. ఇది స్వరాజ్ లో పాల్గొన్న మొదటి గ్రామమని, దేశంలో సామ్రాజ్యాలను కదిలించిందనీ, ఈ వందేమాతరం పాట స్వాతంత్ర్య ఉద్యమాన్ని మాత్రమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమానికి రూపురేఖలు దిద్దిందన్నారు.

ఆధ్యాత్మిక మేల్కొలుపును రాజకీయాలను కూడా కలిపిందనీ. నేను అతని మాటల్లో ఒక మాటని జార్జ్ కోల్ బ్రూక్ కు గ్లాడ్స్ మెమోయర్ వాల్యూమ్ 1లో ఉదహరించాలనుకుంటున్నారు. అదేమిటంటే త్వరలో సాధువులు, సన్యాసుల వల్ల, స్వేచ్ఛగా తిరిగే ఫకీర్ల వల్ల వినాశనం జరగబోతుందనీ, ఏ వ్యక్తులు సామ్రాజ్యాలను, ప్రావిన్స్ లను ఏటా ఆక్రమిస్తున్నారో, అతను ఉపయోగించిన పదాన్ని చూడండని, మన సాధువులు సామ్రాజ్యాలను పీడిస్తున్నారు అని వాడారనీ, త్వరలోనే ఇది మర్చిపోబడిందనీ, మన సాధువులను దోపిడీదారులు,



దొంగలతో పోల్చారనీ,

కానీ ఆనందమఠ్ పుట్టిన కొద్దిసేపటికే ఇది మళ్ళీ గుర్తుకు వచ్చిందనీ. మనం మాట్లాడుకుంటున్నామన్నారు. అది ఉయ్యాలవాడ, నరసింహా రెడ్డి వార్ కోయలకుంట్లకి చెందిన వారు, అది నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో ఉందనీ, నా తల్లి కోవేలకుంట్లలో జన్మించిందని, నా తాత, ముత్తాత ఈ కోవేలకుంట్లకి ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని పార్లమెంట్ లో చెప్పడానికి నేను గర్విస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

నా పూర్వీకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారనీ, అతని పేరు చరిత్ర పాఠ్య పుస్తకం నుండి తొలగించబడిందనీ, పింగళి వెంకయ్య,మా ఆంధ్రప్రదేశ్ కుమారుడు, జాతీయ జెండాను రూపొందించాడు. చరిత్ర నుండి ప్రధాన సహకారుల్లో ఒకటి తొలగించబడిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన తర్వాత మాత్రమే ఇది జరిగిందనీ, ఎలా ఉంది? ఇక్కడ ప్రజలందరినీ మళ్ళీ గుర్తు చేసుకున్నారన్నారు. ఇప్పుడు మనం మన యువకులను చూస్తున్నాము, వారి రక్త ప్రవాహంలో దేశభక్తి నిండి ఉందనీ, వికాసిత్ భారత్ వైపు నడుస్తున్నారనీ, . ఇది మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన డీమెకలైజేషన్. మేము మతం, కులం, జాతి, లింగంతో సంబంధం లేకుండా ఈ వందేమాతరంని ఎంతో గర్వంగా, ఉత్సాహంగా పాడుతాము. మీరు మాతృభూమికి నమస్కరిస్తారని అన్నారు. నాకు ఎందుకు తెలియదు, కాని దేశం నుండి కొందరు, ఇక్కడ కూర్చున్న కొంత మంది నాయకులు మాతృభూమికి నమస్కరించలేరు. బహుశా వారి విదేశీ డీఎన్ఏ వారికి ప్రతిఘటిస్తోందనీ, ఈ రోజు సమావేశానికి రాకుండా, అంత ముఖ్యమైన చర్చలో పాల్గొనకుండా వారిని నిరోధిస్తుందనీ, వందేమాతరం. వందేమాతరం పాట మన తోటల గురించి, మన నదుల గురించి ప్రస్తావిస్తుందనీ, ఇది రాజులు, తిరుగుబాటుదారుల గురించి మాత్రమే కాకుండా రైతుల గురించి, అప్పుడు మన దేశంలోని పిల్లల గురించి బోధిస్తుందన్నారు.

అది యుద్ధ నినాదం అని అర్థం చేసుకోండి, దేశభక్తి దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిందనీ, నాకు ఎందుకు తెలియదు, దుర్గా మాత మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం, ప్రతిరోజు దుర్గా పూజ నిర్వహించే రాష్ట్రం, వారు వందేమాతరం నుండి దుర్గా, వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను తొలగించడంపై కాంగ్రెస్ ఎప్పుడూ ప్రశ్నించలేదన్నారు. 1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం తెలిపిన నెహ్రూజీ క్యాబినెట్‌కు చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలి. మన దేశంలోని ప్రతి హిందూ, ముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, వారిని అభినందిస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

వందేమాతరం 150 సంవత్సరాలు జరుపుకుంటున్నందుకు మా భారత ప్రధానమంత్రికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాననీ, ఈ 150 సంవత్సరాలు కేవలం ఈ ప్రయాణం మన దేశాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఈ 150 సంవత్సరాల ప్రయాణం మన పూర్వీకుల ధైర్యాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఇది మన గ్రామస్థుల త్యాగాన్ని, మన దేశంలోని లక్షలాది మంది స్వరాలను ప్రతిబింబిస్తుందనీ. ఇది కేవలం దేశభక్తి ఎక్కడ దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించింది? దుర్గా మా మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం ప్రతిరోజు దుర్గా పూజ చేసే రాష్ట్రం, దుర్గా వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను వందేమాతరం నుండి తొలగించడానికి కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించలేదో నాకు తెలియదన్నారు.

1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం వ్యక్తం చేసిన నెహ్రూజీ మంత్రి వర్గానికి చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. సార్, మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీ, అతను..ఆయన మాట్లాడుతూ, ఈ పాటను మతపరమైన పాటగా చూడవద్దు, కాని ఇది మన దేశంలోని ప్రతి హిందువు మరియు ముస్లిం గర్వంగా పాడే ఒక స్ఫూర్తిదాయకమైన పాటగా చూడండి అని అన్నారనీ గుర్తు చేశారు.. మా ఏఆర్ రెహమాన్ సంగీత విద్వాంసుడు తన మాతృభూమికి వందనం ఆల్బమ్‌లో ఈ వందే మాతరాన్ని పాడి మొత్తం దేశంలో ప్రకంపనలు సృష్టించాడనీ. ఈ వందేమాతరం పాడి దేశమంతటా అలజడి సృష్టించారనీ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలని పేర్కొన్నారనీ, మన దేశంలోని ప్రతి హిందువు మముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, ప్రధానికి నేను కృతజ్ఞుడను అనీ, మన గ్రామాలు మన దేశంలోని లక్షలాది మంది ప్రజల గొంతుక కూడా. ఇది కేవలం సంగీత స్వరం లేదా సాహిత్యం కాదనీ, ఇది ప్రతి భారతీయుని ఆత్మను దేశభక్తితో నింపే శక్తి అనీ, ఈ ప్రసంగం కాగితం ముక్క నుండి కాదు, నా హృదయం నుండి వచ్చిందనీ నేను ఇక్కడ చెప్పడానికి గర్విస్తున్నాననీ, నేను నా తల్లిదండ్రుల తల్లి భూమికి ఓటు వేస్తాననీ, దేశానికి, నా దేశ పార్లమెంటులో ఈ పార్లమెంటులో నిలబడి నేను వందేమాతరం, భారత్ మాతా కి జై అని చెబుతాననీ. నా ప్రసంగానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు అనీ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన ప్రసంగాన్ని ముగించారు.

# అటల్ మోడి సుపరిపాలన కార్యక్రమంలో

# బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజ్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 8**

ఎమ్మిగనూరు లో బిజెపి అసెంబ్లీ కార్యలయంలో బిజెపి ముక్య నాయకులకు, ఎమ్మిగనూరు అసెంబ్లీకి సంబందించిన అన్ని మండలాల అద్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేసిన రజక రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ మతి సావిత్రి

మాట్లాడుతూ 12 వ తారికున కర్నూలు లో జరిగే కార్యక్రమానికి ఎమ్మిగనూరు అసెంబ్లీ నుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.

ఎమ్మిగనూరు అసెంబ్లీలో బిజెపి కార్యకర్తలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి మాకు ఒక కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులకోసం అధిష్టానానికి సిఫారసు చెయ్యమని కొంతమంది కార్యకర్తలు కొరగా ప్రస్తుతం కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేవని గతంలోనే ఈ పదవులను బిజెపి అదిష్టానం రద్దుచేసిందని తెలియచేశారు.





ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి దయాసాగర్, బిజెపి నేత గురురాజ్ దేశాయ్, బిజెపి సినియర్ నాయకులు వెంకట శర్మ, నందవరం మండలాద్యక్షులు రాజశెఖర్ స్వామి, మాజీ కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, బిజెపి నాయకురాలు మాదవి లత ఎల్ ఎల్ సి కలువ చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజి ఉపాధ్యక్షుడు బి ఎల్ నారాయణ,కురువ బడే సాబ్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి, గాజుల సురేంద్ర 29 ఇంచార్జ్, సినియర్ బిజెపి నాయకులు మెకానిక్ శ్రీను, కాసిం నాయుడు6 వార్డు ఇంచార్జ్, మజార లోకేష్ మాజీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు అబ్దుల్, గని, మరియు బిజెపి సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణంలోని భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ భవనాన్ని

# ఉపయోగంలోకి తేవాలని

# త్వరగా ప్రారంభోత్సవం చేయా

**బద్వేల్ డిసెంబర్ 8 (పల్లె వెలుగు )**



బద్వేల్ ఆర్డిఓ గారికి వినతిపత్రం దళిత ప్రజా సంఘం నాయకులు ఇవ్వడం జరిగిందిబద్వేల్ పట్టణంలోని కమలమ్మ నగర్ దగ్గర ఉన్న అంబేద్కర్ భవనం పూర్తి 15 సంవత్సరాలు అయిందని అయితే భవన ప్రారంభోత్సవం నేటికి జరగకపోవడం వల్ల సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే వీలు లేకుండా పోయిందని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ గారికి దళిత ప్రజా సంఘ నాయకులు ముండ్లపాటి పిచ్చయ్య పడిగా వెంకటరమణ ముత్యాల రమణ యోనా ప్రసన్న చిన్నయ్య నరసింహులు ఆర్డిఓ ను కలిసి ప్రారంభోత్సవం చేయకపోవడం వల్ల భవనం నిరుపయోగంగా ఉందని అక్కడ సభలు సమావేశంలో జరుపుకునే దానికి వీలు లేకుండా పోయిందని ముఖ్యంగా నీటి వసతి లేదని ఫర్నిచర్ లేదని అంబేద్కర్ భవనం దగ్గరికి సిమెంట్ రోడ్డు లేదని ఆర్డిఓ గారిని విన్నవించగా వెంటనే ఆయన పై అధికారులతో మాట్లాడి త్వరలో ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకుంటామని నీటి వసతి కల్పించుటకు మున్సిపల్ కమిషనర్ గారితో మాట్లాడి త్వరలో నీటి వసతి ఏర్పాటు చేయమని చెప్పడం జరిగిందన్నారు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి గారితో మాట్లాడి మౌలిక వసతులు గురించి చర్చించారని ప్రారంభోత్సవ నాటికి అన్ని వస్తువులతో కూడిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు పడిగా వెంకటరమణ ముండ్లపాటి పిచ్చయ్య దళిత నాయకులు యోనా ప్రసన్న ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు వికలాంగుల పోరాట సమితి పట్టణ అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పర కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి..





### ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు గోనబావి గోపాల్..

**కోసిగి, డిసెంబర్ - 08 (పల్లెవెలుగు):** ఉప్పర సంఘం కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్ మరియు జిల్లా కార్యదర్శి యూకే. వీరేంద్ర అన్నారు. సోమవారం కోసిగి మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉప్పర కులస్తులను ఆదుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు తమ కులానికి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. అనంతరం సజ్జలగుడ్డ%శీ% గ్రామంలో శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు అతి తొందర్లోనే భగీరథ మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సజ్జలగుడ్డ%శీ%లో నిర్వహిస్తామని వారు తెలిపారు. ఉప్పర కులస్తుల గ్రామ నూతన కమిటీ ఎన్నిక : సజ్జలగుడ్డ%శీ% గ్రామంలో ఉప్పర కులస్తుల గ్రామ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్, జిల్లా కార్యదర్శి యూకే. వీరేంద్ర ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ గౌరవ అధ్యక్షులుగా యు. శివానందప్ప, యు. బసవరాజు, అధ్యక్షులుగా హనుమంతు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ గా నెట్టే కంటయ్య తోపాటు తదితరులను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






## ఉచిత ఇసుక ఇస్తామన్న హామీని అమలు చేయాలి.

### సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 8**

ఈరోజు స్థానిక సబ్ కలెక్టర్ ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పీఎస్ గోపాల్ బి తిప్పన్న నాయకుల పి ఈరన్న డి లక్ష్మన్న మీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఉచిత ఇసుక ఇస్తామన్న హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని అదేవిధంగా ప్రజలకు కూడా ఎక్కువ అమౌంట్ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదోని పట్టణంలో ఇలాంటి అనుమతులు లేకుండా ఇసుక డంపు యార్డును ఏర్పాటు చేసి ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని అన్నారు. కావున తక్షణమే ఇసుక సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి గతంలో ఉన్న బిఓఎల్ స్కీంను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణమూర్తి, వెంకటేష్,మల్లికార్జున,వీరేష్, తిక్కప్ప,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సెంట్రింగ్ జి. ఈరన్న,బి ఈరన్న పాల్గొన్నారు.



## కాశినాయన మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల రైతు విభాగం అధ్యక్షులుగా అట్లూరు రామలక్ష్మి రెడ్డి నియమించారు

**కాశి నాయన డిసెంబర్ 8( పల్లె వెలుగు )**

మరియుమండల రైతు విభాగ జనరల్ సెక్రెటరీ గుర్రాల శంకర్ రెడ్డి , (విష్ణు) గార్లు నియమితులైన సందర్భంగా, ఈరోజు పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హనుమంతు రెడ్డి, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి, బి కోడూరు మండలం వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ లక్ష్మీ నర్సారెడ్డి,ప్రవల్హాద్ రెడ్డి, సిద్దేశ్వర రెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా మేధావులు విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్ గాజులపల్లె రవిచంద్ర, మండల ప్రచార విభాగం సెక్రటరీ పెసల గణేష్, పార్టీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, షేక్ మస్తాన్, హరిచంద్రారెడ్డి, గంగయ్య, మస్తాన్ , నర్సిరెడ్డి,పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు





## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సిడిపిఓ తేజేశ్వరి

**ఆళ్లగడ్డ డిసెంబర్ 8, పల్లెపల్లె వెలుగు వెలుగు**

విద్యార్థిని, విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్మూలనకు తమవంతు బాధ్యత వహించాలని ఆళ్లగడ్డ తాలూకా ప్రాజెక్ట్ సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని కోటకందుకూరు ఏపీ మోడల్ స్కూల్ లో భేటీ బచావో, భేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ, సైబర్ నేరాలు, బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, దీనిపై పోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తు పై ప్రభావం చూపుతాయి కాబట్టి చాలావరకు బాల్యవివాహాలు నిర్మూలించాలని అన్నారు. అలాగే సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, చదువుపట్ల శ్రద్ధ వహించి మీ భవిష్యత్తును మీరే తీర్చి దిద్దుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, స్కూల్ ప్రిన్సిపల్ రాజు, అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న ఎమ్మిగనూరు కు మందకృష్ణ మాదిగ రాక

### వికలాంగుల పోరాట సమితి సభకు మందకృష్ణ మాది హాజరు.

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 8**







వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో, 13.12. 2025, న ఎమ్మిగనూర్ లో జరుగు వికలాంగుల సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, వస్తున్న శుభ సందర్భంగా స్థానిక ఆదోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ, పట్టణ ఇన్చార్జి గుమ్మల బాలస్వామి మాదిగ, అధ్యక్షతన ఏర్పాటు చేసిన, సమావేశానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పులికుంట్ల గోపి మాదిగ మరియు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ,మరియు జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత కర్నూలు జిల్లాకి మొట్ట మొదటి సారి మందకృష్ణ మాదిగ,వస్తున్నారు కావున ఘనంగా స్వాగతించుకొని వికలాంగుల సభను విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి టీఎస్ వీరేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బాలన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు జగన్ మాదిగ,మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఎం కిరణ్,అమరావతి నరసింహులు, ఎమ్మెస్పి మండల నాయకులు హుస్సేనప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ మాదిగ,టౌన్ కో కన్వీనర్, జిఎస్ దత్తు మాదిగ, సుధాకర్ మాదిగ. తిప్పన్న మాదిగ, శివ, నకుల రాజు, పరమేష్ హరి, గుమ్మల ప్రభాకర్, తిమ్మన్న, అంజనప్ప మరియు తదితరులుపాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనకు మేము సైతం

### కావాలి కావాలి ఆదోని జిల్లా కావాలి అని పద్మశాలి కుల బాంధవులు దీక్షకు సంఘీభావం.



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 8**

ఆదోని జిల్లా ఏర్పాటుకై కావాలి కావాలి ఆదోని జిల్లా కావాలి ఆదోని జిల్లా కోసం పద్మశాలి కుల బాంధవులు సాయం సహకారం ఉంటుందని జిల్లా సాధన కమిటీ సభ్యులకు తెలపడం జరిగింది.23వ రోజు ఆదోని జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు రిలే నిరాహార దీక్ష పద్మశాలి యువజన సంఘం సభ్యులు దీక్ష లో కూర్చోవడం జరిగింది. దీక్షలో కూర్చున్న సభ్యులు ఆదోని పద్మశాలి సేవా సంఘం ప్రెసిడెంట్ ఓదార్పు లక్ష్మన్న మాజీ పద్మశాలి సేవా సంఘం కార్య నిర్వహణ కార్యదర్శి చిలక శేఖర్ గౌరవాధ్యక్షులు పోబ్బతి రంగస్వామి నరాల రామాంజనేయులు బుధవారపు నాగరాజు చిలక కృష్ణ గంజి వీరభద్ర జేరుబండి మూర్తి సిరిశాల నారాయణ బుధవార్పు నాగేంద్ర గంట హనుమంతప్ప యేసు రాఘవేంద్ర క్యామ శ్రీనివాసులు మరి కొంతమంది సభ్యులు దీక్ష శిబిరంలో జిల్లా సాధనకై ఈరోజు ఒక రోజు నిరాహార దీక్షలు కూర్చోవడం జరిగింది. దీక్షకు సహకరించిన కుల బాంధవులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం.

## ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**ప్రొద్దుటూర్లు డిసెంబర్ 8 పల్లె వెలుగు**



ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అని బిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో ఘనంగా” ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం” నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల నాయకులు మండల నాయకులు పాల్గొనడం జరిగింది. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని సంక్షేమ పథకాలు అవకాశం కల్పించాలని ఈ కార్యక్రమంలో గౌసీపీర్ హనుమంతు సావిత్రి కృష్ణవేణి మాబు అంజలి సుబ్బయ్య దివ్యాంగులు పాల్గొన్నారు.

# కర్నూలు నడిబొడ్డున 'భారతరత్న'.. డిసెంబర్ 12న వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం!





**– అజాతశత్రువుకు ఘన నివాళి అర్పించేందుకు బీజేపీ సన్నద్ధం**

**– భారీ జన సమీకరణకు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ పిలుపు**

**– భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన మహనీయుడు, అజాతశత్రువు, మాజీ ప్రధాని అటల్ బిహారీ –వాజ్‌పేయి స్ఫూర్తిని కర్నూలు గడ్డపై శాశ్వతం చేసేందుకు భారతీయ జనతా పార్టీ నడుం బిగించింది. కర్నూలు నగరంలోని ధర్నా చౌక్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

'భారతరత్న' వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రంగం సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని ఒక ఉత్సవంలా, ప్రతి కార్యకర్త గర్వపడేలా నిర్వహించేందుకు జిల్లా బీజేపీ శాఖ కంకణం కట్టుకుంది.సన్నాహక సమావేశం – సమర శంఖంఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కల్లూరులోని కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. కేవలం విగ్రహావిష్కరణగానే కాకుండా, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేలా ఈ వేడుకను నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. "వాజ్‌పేయి కేవలం బీజేపీ నాయకుడు మాత్రమే కాదు, దేశం గర్వించదగ్గ గొప్ప ప్రధాని. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం మనందరి బాధ్యత" అని ఉద్ఘాటించారు. డిసెంబర్ 12న జరిగే ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని, బైక్ ర్యాలీలతో నగరాన్ని హోరెత్తించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కదలిరానున్న కాషాయ దళంఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహం చూపిస్తున్నారు. సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి, జీఎస్ నాగరాజు, మద్దిలేటి రెడ్డి, రవితేజ, రామ్మోహన్ రెడ్డి, కొట్టే చెన్నయ్య, కేపీ మద్దిలేటి, శారద, శకుంతల, నాగేంద్ర, రవి తదితర ముఖ్య నాయకులు పాల్గొని తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.డిసెంబర్ 12న కర్నూలు ధర్నా చౌక్ వాజ్‌పేయి నామస్మరణతో మారుమోగనుందని, ఈ వేడుక జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జాతీయ మిషన్ వంట నూనెలు మరియు పప్పు దినుసులు అభివృద్ధి పథకం క్రింద రైతులకు క్రిమిసంహారక మందులు పంపిణీ.

**రైతులకు క్రిమిసంహారక మందులు పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

ముద్దనూరు మండలం డిసెంబర్ 8 పల్లె వెలుగు

రాజుగురువాయపల్లె,మరియు పెనీకలపాడు గ్రామంలో సామూహిక ప్రదర్శన క్షేత్రముల క్రింద సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు,కంది పంటలకు సస్యరక్షణ చర్యల నిమిత్తము రైతులకు కొరాజిన్,వేప నూనె,కాంటాప్ ,పిప్రొ నిల్ ,క్రిమిసంహారక మందులను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం మరియు పోషకాల భద్రత మరియు జాతీయ మిషన్ వంట నూనెలు మరియు పప్పు దినుసుల అభివృద్ధి పథకం క్రింద రైతులకు క్రిమిసంహారక మందులను అందించినట్లు తెలిపారు. అవసరం మేరకే సిఫారస్ చేసిన పరిమాణం మేరకే క్రిమిసంహారక మందులను వాడుకోవాలి అన్నారు. రైతులు క్రిమిసంహారక మందులు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.మనిషి పైన క్రిమిసంహారక మందుల అవశేషాలు పడకుండా మాస్క్,చేతులకు గ్లౌజులు,తలకు హెల్మెట్ ధరించి పిచికారి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు సిబ్బంది సందీప్, పాల్గొన్నారు.

## లక్ష్మయ్య ఆచారి భౌతికకాయానికి గౌరు దంపతుల నివాళి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ భర్త కే. లక్ష్మయ్య ఆచారి ఆకస్మిక మృతి పట్ల పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లిన గౌరు దంపతులు.. లక్ష్మయ్య ఆచారి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగులు ధర్నా



శిరివెళ్ల :

సిరివెళ్ల మండల కేంద్రంలోని కెడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘ సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం ధర్నా చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోల యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ల కంబలూరు యాలూరు బోయలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి, సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు ధర్నా నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక, అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు, ప్రియలత లకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ యూనియన్ నేత కాణాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ బేగ్, అక్తర్ హుస్సేన్, భాస్కర్, జనార్ధన్, అన్వర్ మరియు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..!

**– పీజీఆర్ఎస్ లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం**

**– ఇరువురి సస్పెన్షన్, ఇద్దరికి చార్జ్ మెమోలు జారీ**

**– అర్జీదారులకు సరైన సమాధానాన్ని అందించండి,**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప జిల్లా బ్యూరో పల్లె వెలుగు డిసెంబర్ 8

వైయస్సార్ కడప డిసెంబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా.. సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి సిబ్బంది ఎలాంటి డాక్యుమెంట్లను అప్లోడ్ చేస్తున్నారన్న విషయాన్ని సంబంధిత పైఅధికారి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏదైనా నిర్లక్ష్యం జరిగితే కిందిస్థాయి సిబ్బందితో పాటు, జిల్లా స్థాయి అధికారి కూడా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కావున ప్రతి క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

**పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం కారణంగా...ఇరువురి సస్పెన్షన్,ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు...**

కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ %ఒ% ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ...

**ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు..**

సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి, అలాగే ఏడి సర్వే %ఒ% ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్.హెచ్.ఓ. పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## 50 వేల విలువగల స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన మాజీ ఐజి.




శిరివెళ్ల :

సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు రాయలసీమ పోలీస్ ఆఫీసర్ మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్ విద్యార్థిని విద్యార్థులకు 50 వేల విలువచేసే స్టడీ మెటీరియల్ మరియు ఆహుజా సౌండ్ సిస్టం పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు తెలిపారు. రానున్న పోటీ పరీక్షలతో పాటు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జనరల్ నాలెడ్జికి ఎంతగానో ఉపయోగపడే స్టడీ మెటీరియల్ ను మరియు హైస్కూల్లో నిర్వహించే పలు కళా సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే సౌండ్ సిస్టం అందజేయడం విద్యా దానంలో ఒక భాగమని ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఐజీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పట్టు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొండగిరి బస్వరాజ్**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని సిద్ధాహంగీర్గ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థి కిండగిరి బస్వరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ఏకైక లక్ష్యమని చెప్పారు. తనకు గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియపరిచారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం అవసరమన్నారు. గ్రామ మౌలిక వసతులు మెరుగుపరచడం రోడ్ల అభివృద్ధి వ్యవసాయానికి మద్దతు మహిళలకు సాధికారత ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా యువత గ్రామ అభివృద్ధిలో సురకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తూ సిద్ధహంగీర్గ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com